



భీమవరంలో జరుగుతున్న సిఐటియు రాష్ట్ర మహాసభలో చర్చిస్తున్న జిల్లా ప్రతినిధులు

కులాల యుద్ధం కాదు... క్లాస్‌ల యుద్ధం

- పేదలు, రైతులు ప్రభుత్వానికి రెండు కళ్లు
- జనాలను చంపి చంద్రబాబు మొసలి కన్నీరు
- రాజమహేంద్రవరం సభలో సిఎం జగన్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్రంలో జరుగుతున్నది కులాల మధ్య యుద్ధం కాదని క్లాస్‌ల యుద్ధమని సిఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. 3వ విడద వైఎస్‌ఆర్ పెన్షన్ కానుక కార్యక్రమాన్ని రాజమహేంద్రవరంలో ఆయన మంగళవారం ప్రారంభించారు. తొలుత ఆయన హెలికాప్టర్‌లో నగరంలోని మున్సిపల్ స్టేడియానికి చేరుకున్నారు. అనంతరం చర్చిరోడ్డు, నందం గనిరాజు సెంటర్ మీదుగా ఆర్ట్స్ కళాశాలలో సభా ప్రాంగణానికి రోడ్డు మార్గం గుండా చేరుకున్నారు. ప్రజలు పూల జల్లులతో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆర్ట్స్ కళాశాలలో కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. పేదలు, రైతులు రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్లు అన్నారు. అధికారంలోకి రాగానే రూ. 2వేలుగా ఉన్న పింఛన్ మొత్తాన్ని ప్రతి ఏటా రూ.250 పెంచుతామనే హామీని నిలబెట్టుకున్నానని పేర్కొన్నారు. గత టిడిపి హయాంలో పింఛన్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ఇంటికే పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. పింఛన్ల పెంపుతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతుందన్నారు. లబ్ధిదారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందన్నారు.

టిడిపి హయాంలో పింఛన్ల కోసం రూ.400 కోట్లు ఖర్చు చేస్తే తాము రూ.1,765 కోట్లు కేటాయిస్తున్నా మన్నారు. రూ.10 వేల వరకు పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. వద్ధులకే కాకుండా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అర్హులందరికీ ఠంచనుగా పింఛను అందిస్తున్నామని తెలిపారు. కొత్తగా మంజూరైన బియ్యం కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు, వాలంటీర్లు ఇంటికే వెళ్లి లబ్ధిదారులకు అందిస్తున్నారని సిఎం ప్రకటించారు. ఎలాంటి వివక్ష లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నా మన్నారు. టిడిపి హయాంలో జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగి లంచం ఇస్తే తప్ప పెన్షన్ మంజూరు అయ్యేది కాదని గుర్తు చేశారు.

పిట్ట కథలతో బాబుపై విమర్శలు

ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుపై సిఎం జగన్ తనదైన శైలిలో విమర్శలు చేశారు. పిట్ట కథలు చెబుతూ విమర్శనాస్త్రాలు సంధించారు. ఆయన మాట్లాడుతూ... కోర్టులో జడ్జి ముందుకు వచ్చి 'అయ్యా తల్లిదండ్రులు లేని వాడ్ని నన్ను శిక్షించకండి. అని బోరున ఒకాయన ఏడ్చాడట. ఆ ఏడ్పు చూసి జడ్జిగారు జాలిపడి ప్రాసిక్యూటర్‌ను నిందితుడు చేసిన తప్పేంటి అని అడగారట. ప్రాసిక్యూటర్ మాట్లాడుతూ ఆయన చెప్పింది నిజమే సార్, ఈ మనిషికి తల్లి దండ్రులు లేరు అన్నారట. కారణం.. ఆ తల్లిదండ్రులను చంపేసిన వ్యక్తే ఇతనే అని చెప్పరట' చంద్రబాబును చూస్తే ఇలాగే అనిపిస్తోంది అని విమర్శించారు.

చంద్రబాబు తొలి దశ నుంచి ఎన్‌టిఆర్‌ను అడ్డుపెట్టుకుని, శవ రాజకీయాలు చేశారన్నారు. ఇలాంటి ప్రతిపక్ష నేత ఉండటం రాష్ట్రానికి పట్టిన ఖర్మ తీవ్రంగా విమర్శించారు. చంపేది చంద్రబాబే మళ్లీ మొసలి కన్నీరు కారుస్తూ డ్రామాలు ఆడేది ఆయనేనన్నారు. చంద్రబాబు సభలకు జనాధారణ కరువైందన్నారు. అయితే ఎల్లో మీడియాలో జనం వచ్చినట్లు చూపించి, ఇతర ప్రాంతాల ప్రజలను మధ్య పెట్టేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఫొటో షూట్ కోసమే పుష్కరాల్లో 29 మందిని బలిగొన్నారన్నారు. చంద్రబాబును నిలదీస్తే కుంభమేళాలో తొక్కిసలాట జరగలేదా? జనం చనిపోలేదా? అంటూ వెటకారం చేశారని తెలిపారు. కందుకూరులో చిన్న రోడ్డులో ర్యాలీ నిర్వహించి ఎనిమిది మందిని బలిగొన్నారని ఆరోపించారు. వెంటనే ఆసుపత్రికి వెళ్లి డ్రామాలు మొదలు పెట్టేశారని విమర్శించారు. చనిపోయిన వాళ్లకు చెక్కుల పంపిణీ పేరుతో మరో సారి ఫొటో షూట్ చేశారన్నారు. రాష్ట్రంలో పేదలకు పెత్తం దారులకు మధ్య జరిగే యుద్ధమే వచ్చే ఎన్నికలన్నారు. పేదల ప్రతినిధిగా వైసిపి ఎప్పుడూ నిలబడుతుందన్నారు.

తొలుత ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, రాజమహేంద్రవరం ఎంపీ భరత్‌రామ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, తానేటి వనిత, దాడిశెట్టి రాజా, కారుమూరి నాగేశ్వరరావు, ఎంపీలు సుభాష్ చంద్రబోస్, వంగా గీత, చింతా అనురాధ, జడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, రాష్ట్ర పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ముఖ్యకార్యదర్శి గోపాలకష్ణ ద్వివేది, డిసిసిబి చైర్మన్ వీర్రాజు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ, శాసన మండలి చైర్మన్ మోసేన్ రాజు, ఎంఎల్‌ఎలు జక్కంపూడి రాజా, ఎస్.సూర్య నారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కన్నబాబు, ధనలక్ష్మి, చిట్టిబాబు, వరప్రసాదరావు, రూడా చైర్మన్ షర్మిలా రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఆర్‌డిఒలు పాల్గొన్నారు.



రాజమహేంద్రవరం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌కు స్వాగతం చెబుతున్న ప్రజలు

జగన్‌సభకు అధికార దుర్వినియోగం : గన్ని

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జగన్మోహనరెడ్డి సభలకు వేలమంది పోలీసులతో భద్రత కల్పిస్తున్న ప్రభుత్వం ప్రతిపక్ష నేత సభలకు మాత్రం భద్రత కల్పించకపోగా ప్రజాస్వామ్య వ్యతిరేక జిఒలను విడుదల చేయడం అత్యంత దుర్మార్గమని గుడా మాజీ చైర్మన్, టిడిని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ అన్నారు. చంద్రబాబు సభలకు స్వచ్ఛందంగా తరలివస్తున్న లక్షలాది జనాలను చూసి భయపడి జగన్ సర్కార్ ప్రజాస్వామ్య వ్యతిరేక జిఒలు ఇస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువనేత లోకేష్ చేపట్టబోయే పాదయాత్రను అడ్డుకోవడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. పాతికవేల మంది జనాలు కూడా పట్టని ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నింపడానికి రెండు జిల్లాల నుంచి ప్రజలను, విద్యార్థులను, డ్వాక్రా మహిళలను బలవంతంగా తరలిస్తూ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందన్నారు. జగన్ వస్తే రాజమహేంద్రవరం నగరాన్ని దిగ్బంధం చేసి ప్రజా జీవనాన్ని స్తంభింపజేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ప్రధాన ప్రతిపక్షనేత చంద్రబాబు సభలకు కనీస భద్రతను ఏర్పాటు చేయలేని ప్రభుత్వం జనం లేని జగన్ సభకు నాలుగువేల మంది పోలీసులతో భద్రత కల్పించడం సిగ్గుచేటన్నారు. ప్రజలందరూ వీటిని గమనిస్తున్నారన్నారు.

కూలిన కల్వర్టుతో ప్రజల ఇబ్బందులు

ప్రజాశక్తి-గోకవరం

కూలిన కల్వర్టుతో ప్రజలు నానా ఇబ్బదులు పడుతున్నారు. మండలంలోని రంప యర్రంపాలెంలో దళితుల కాలనీని ఆనుకుని కల్వర్టు ఉంది. ఈ కాలనీలో 400 వరకూ కుటుంబాలు ఉంటున్నాయి. వారు ఏ అవసరానికైనా కల్వర్టును దాటి వెళ్లాల్సిన పరిస్థితి. అయితే ఏడాది క్రితం ఈ కల్వర్టు కూలిపోయింది. ఈ సమస్యను పంచాయతీ అధికారికి పలుమార్లు విన్నవించుకున్నా పట్టించు కోలేదు. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు తెలిపారు. దళితల కాలనీకి చెందిన కల్వర్టు కావడంతో వివక్ష చూపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పంచాయతీ అధికారి కూడా కార్యాలయానికి వారంలో ఒకరోజు మాత్రమే వస్తున్నారని వారు తెలిపారు. సమస్యలను పట్టించుకోవట్లేదన, శానిటేషన్‌పై పర్యవేక్షణ లేదని గ్రామస్తులు చెబుతున్నారు. సాల్వెన్స్ సర్టిఫికెట్లపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని తెలిపారు. దీనిపై జిల్లా, మండల ఉన్నతాధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని రంపయర్రంపాలెం ప్రజలు కోరుతున్నారు



ఎస్‌సి పేటలో కూలిన కల్వర్టు

విశ్రాంత ఉపాధ్యాయుడు రామ్మూర్తికి పలువురి సంతాపం

ప్రజాశక్తి - నిడదవోలు



సెయింట్ ఆంబ్రోస్ హైస్కూలు విశ్రాంత ఉపాధ్యాయుడు నిడదవోలు రామ్మూర్తి(77)కి పలువురు సంతాపం తెలిపారు. ఆయన మంగళవారం రాత్రి మతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. ఆయన మతికి పాస్టర్లు జి.గాబ్రియేల్, జి.బాలశౌరి, ఇంజే పాల్, విశ్రాంత ఉపాధ్యాయులు కె.గోపాల్‌స్వామి, ఆర్‌ఎల్.నరసింహారావు, ఎం.సదాశివరావు, వి.ఉమాశంకర్, పూర్వ విద్యార్థులు సంతాపం తెలిపారు

గుండెపోటుతో విఆర్‌ఎ మృతి

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని వెంకటాయపాలెం విఆర్‌ఎ ఎస్‌కె.మాబుసుభాని(54) గుండెపోటుతో మంగళవారం మృతి చెందారు. ఆయన స్వగ్రామం చిట్యాలలో ఆయన గుండెపోటుకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు గోపాలపురం సిహెచ్‌సికి తరలించారు. వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మార్గం మధ్యలోనే మృతి చెందాడు. రెవెన్యూ అధికారులు, విఆర్‌ఒలు, విఆర్‌ఎలు భౌతిక కాయానికి నివాళు లర్పించి సంతాపం తెలిపారు.

గర్భధారణ జాగ్రత్తలపై అవగాహన

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని సంజీవయ్యనగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో యుక్త వయసులో గర్భధారణ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ ఆసుపత్రిలో లభించే సేవలు, వివిధ పథకాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిహెచ్ఇఒ వైఎస్.రాయుడు, ఎంఎల్‌హెచ్‌పి వి.మౌనిక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి లక్ష్మీకాంతం, ఎఎన్‌ఎం, అంగన్‌వాడీ కార్యకర్త పాల్గొన్నారు.

ఆదర్శనీయురాలు సావిత్రిబాయిపూలే

ప్రజాశక్తి - యంత్రాంగం

సావిత్రిబాయిపూలే ఆదర్శనీయురాలని పలువురు వక్తలు అన్నారు. సావిత్రిబాయిపూలే జయంతిని మంగళవారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళుర్పించారు. **రాజమహేంద్రవరం** సిఐటియు కార్యాలయంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. తొలుతా ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కార్యదర్శులు వి.రాంబాబు, ఎన్.రాజా మాట్లాడారు. సావిత్రిబాయి పూలే దేశంలో తొలి మహిళ ఉపాధ్యాయరాలు అన్నారు. నాడు స్త్రీవిద్య కోసం ఎనలేని కషిచేసిన ఆశయ మూర్తి, ప్రముఖ సంఘసంస్కర్త అని కొనియాడారూ. ఇటువంటి సంఘసంస్కర్తల ఆశయాలకు నేటి పాలకులు తూట్లు పొడుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.అశోక్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ తదితరులు అని పాల్గొన్నారు. **తాళ్లపూడిలో** మానవత ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతిని కరిబండి విద్యాసంస్థల ప్రాంగణంలో జరుగుతున్న పోలీసు, ఎస్‌ఐ పరీక్షలకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలో నిర్వహించారు. మండల గణాంక అధికారి మానవతా మండల శాఖ అధ్యక్షుడు జోడాల వెంకటేశ్వరరావు మాట్లాడారు. సావిత్రిబాయిపూలే జీవితంలో కొన్ని ఘటనలను వివరించారు. మానవతా సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. **నిడదవోలులో** కెవిపిఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జువ్వల రాంబాబు మాట్లాడారు. సావిత్రిబాయిపూలే జయంతి రోజును 'జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం'గా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ముందుగా డ్రాయింగ్ ఉపాధ్యాయులు కె.సురేష్, కె.గోపి, షాహీలు సావిత్రి భాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత తొలి మహిళా ఉపాధ్యాయినిగా. సామాజిక వైతాళికురాలిగా బాలికా విద్య కోసం పాటుపడిన వ్యక్తి సావిత్రిబాయిపూలే అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు కె.వసంతరాజు, నిడదవోలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మత్తి అర్జునుడు, గారపాటి ప్రసన్న, లక్ష్మీ వెంకట్రావు, టి.నాని తదితరులు పాల్గొన్నారు. **రాజానగరం** ఆదికవి నన్నయ యూనివర్సిటీలో సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విసి జగన్నాథరావు సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతికూల వాతావరణంలో స్త్రీల హక్కుల కోసం పోరాటం చేసిన ధీరనారి సావిత్రిబాయిపూలే అన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అన్నారు. విద్యతోనే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి, దాని కోసమే నిరంతరం పనిచేశారన్నారు. దేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారన్నారు. ఆమెను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు డాక్టర్ ఎన్.ఉదయభాస్కర్, డాక్టర్ కె.నూకరత్నం, డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, డాక్టర్ కెవి.స్వామి, డాక్టర్ పి.విజయనిర్మల, డాక్టర్ పి.ఉమమహేశ్వరి, డాక్టర్ ఎం.గోపాలకృష్ణ, డాక్టర్ కె.రాజరాజేశ్వరిదేవి, సిఇ ఎస్.లింగారెడ్డి, ఫైనాన్స్ ఆఫీసర్ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



నన్నయ యూనివర్శిటీలో...



నిడదవోలులో...



సావిత్రబాయిపూలేకి నివాళులర్పిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

పొట్టకూటి కోసం ప్రమాదకర విన్యాసాలు

ప్రజాశక్తి - దేవరపల్లి

దేవరపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కమిటీ హాల్ వద్ద సోమవారం మాల మాస్టీలు విన్యాసాలు చేశారు. ప్రమాదానికి ఎదురు వెళ్తిష్టు సాహసాలు చేశారు. కాటా రాళ్లను గాల్లోకి విసిరి ఛాతితో ఢీకొట్టడం, పొట్టేలతో పోటీపడటం, రెండు ట్రాక్టర్లను జుట్టుకు కట్టుకొని లాగడం వంటి విన్యాసాలు గగుర్పొడిచాయి. వీరంతా తూర్పు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలకు చెందినవారు. వీధుల్లో ప్రదర్శనలు ఇస్తూ ఆ సంపాదనతో కుటుంబాలను పోషించుకుంటున్నారు. వారందరూ సంచరిజీవులు కావడంతో వారికి ప్రభుత్వ పథకాలు రావడంలేదని, తమ వత్తికి ఆదరణ లేకపోవడం ప్రభుత్వ సహకారం లేకపోవడంతో సమస్యలు వలయంలో ఉన్నామంటూ వారంతా ఆవేదన చెందుతున్నారు. వివిధ ప్రాంతాలకు వెళ్లి తమ సాహసాలు ప్రదర్శించడం వారి వత్తికాగా అక్కడ ప్రజలు ఇచ్చిన కానుకలు తీసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. తమకు ప్రభుత్వ సాయం అందించాలని కోరుతున్నారు.




కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న సాయాబాబా తదితరులు

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి- కడియం

మండలంలోని వీరవరం గ్రామ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆదిమూలం సాయిబాబా నేతత్వంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులకు మంగళవారం నూతన దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ కొంతకాలంగా గ్రామంలో జెఎస్‌పి తరపున పలు సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భవిష్యత్తులో సేవలను మరింత విస్తృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.ప్రభాత్, జి.వీరబాబు, కె.అయ్యప్ప, ఎ.పుల్లయ్య, కె.శ్రీను, కె.చిన్న, జి.గణేష్ తదితరులు పాల్గొన్నారు .

కార్టూ'నిజం'



నా జీతం.. నెలలో ఏ తారీఖున పడుతుందో చెప్పు... అప్పుడు నమ్ముతాను నిన్ను..!!!

క్షయ రహిత సమాజానికి కృషి

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం, పెరవలి

క్షయ రహిత సమాజానికి కృషి చేయాలని ఆశాలు, ఎఎన్‌ఎంలకు వైద్యాధికారులు సూచించారు. జిల్లా క్షయ నివారణ అధికారి వసుంధర ఆదేశాల మేరకు మంగళవారం ఉండ్రాజవరం పిహెచ్‌సిలో ఆశాలు, ఎఎన్‌ఎంలకు క్షయపై అవగాహన కల్పించారు. హెచ్‌ఐవి, డయాబెటిస్ బాధితులకు, గర్భిణులకు క్షయ లక్షణాలు ఉంటే వెంటనే నిర్ధారణ పరీక్షలు చేయించాలన్నారు ఏవైనా సమస్యలుంటే ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారిని సంప్రదించాలన్నారు. క్షయ బాధితునికి పోషకాహారం నిమిత్త ప్రభుత్వం నెలకు రూ.500 చొప్పున ఆరు నెలల పాటు అందిస్తుందని సూపర్‌వైజర్ వి.ఆశాజ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్‌ఎం ఎం.అమ్ములు, ఆశాలు, హెల్త్ అసిస్టెంట్లు, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. పెరవలి పిహెచ్‌సిలో డాక్టర్ సత్యకృష్ణవేణి, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ వి.ఆశాజ్యోతి ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి సిహెచ్.రమణమూర్తి, ఎఎన్‌ఎం ఎం.అమ్ములు, ఆశాలు, హెల్త్ అసిస్టెంట్లు, హెల్త్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు



పెరవలిలో అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ ఆశాజ్యోతి

'శశిధర్' ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలంలోని వేలివెన్ను శశి విద్యాసంస్థల ప్రాంగణంలో ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలకు స్వాగతం పలుకుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇందులో భాగంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు గురువారం లోగా పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. క్రికెట్‌లో విన్నర్స్‌కు రూ.10వేలు, రన్నర్స్‌కు రూ.6వేలు, కబడ్డీ విజేతలకు రూ.7వేలు, రన్నర్లకు రూ.3,500, వాలీబాల్ విజేతలకు రూ.6వేలు, రన్నర్లకు రూ.3వేలు నగదు బహుమతి ఇస్తామన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఎంట్రీ ఫీజు లేదన్నారు. క్రీడాకారులకు భోజనం, వసతి కల్పిస్తామన్నారు. వివరాలకు 9347277254, 9618766221, 9347556292 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఉపాధి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - ధవళేశ్వరం

యూనియన్ బ్యాంక్ గ్రామ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ రాజామహేంద్రవరం, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో సిసి.టివి (సెక్యూరిటీ కెమెరా) ఇన్‌స్టలేషన్ 13 రోజులు, జ్యూట్ బ్యాగ్‌ల తయారీలో (స్త్రీలు మరియు పురుషులకు)13 రోజులు కోర్సుల్లో ఉచిత శిక్షణకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాకు చెందిన 18 ఏళ్ల నుంచి 45 ఏళ్లలోపు వారు దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ తాడి శ్రీనివాసరావు తెలిపారు. పదవ తరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన ఆరు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో ఆల్కట్ గార్డెన్స్ దగ్గర ఉన్న యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. లేదా 9014328803, 0883-2428807, 0883-2420242 నెంబర్లను సంప్రదించాలన్నారు.

చాగల్లు మండలానికి 405 పెన్షన్లు మంజూరు

చాగల్లు : చాగల్లు మండలంలో కొత్తగా 405 పెన్షన్లు మంజూరయ్యాయని ఎంపిడిఒ బి.రాంప్రసాద్ తెలిపారు. చాగల్లు లో 109 మందికి, చిక్కాలలో 45, కలవలపల్లిలో 49, ఉన్నగట్లలో 54, దారవరంలో 16, చంద్రవరంలో 25, మల్లవరంలో 22, మార్కొండపాడులో 27, నేలటూరులో 9, ఎస్. ముప్పవరంలో నలుగురు, నందిగంపాడు ఆరుగురికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు.

జగన్ సభకు తరలిన జనం

చాగల్లు : వైఎస్‌ఆర్ పెన్షన్ కానుక పెంపు నేపథ్యంలో రాజమహేంద్రవరంలో మంగళవారం నిర్వహించిన సభకు మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్లారు. 18 బస్సుల్లో 980 మంది తరలివెళ్లినట్టు నాయకులు తెలిపారు. చాగల్లు నుంచి నాలుగు, ఉన్నగట్ల, కలవలపల్లి, చిక్కాల, మార్కొండపాడు, బ్రాహ్మణగూడెం గ్రామాల నుంచి రెండేసి బస్సులు, నందిగంపాడు, ఎస్.ముప్పవరం, చంద్రవరం, మల్లవరం, గౌరుపల్లి గ్రామాల నుంచి ఒక్కోబస్సులో జనం తరలివెళ్లారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

ఓర్వలేకే సభలు, సమావేశాల రద్దు జిఒ


ప్రజాశక్తి - పెద్దాపురం

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రోడ్ షోలకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే రాష్ట్ర ప్రభుత్వం రాత్రికి రాత్రి సభలు, సమావేశాలు రద్దు చేస్తూ జీవో జారీ చేసిందని మాజీ మంత్రి, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సభలలో తొక్కిసలాటకు ప్రభుత్వమే కారణమన్నారు. పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం వల్లే తొక్కిసలాట జరిగిందన్నారు. ఈ రద్దు జీవో లోకేష్ పాదయాత్రను అడ్డుకునే కుట్రలో భాగమని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా పాదయాత్ర, ఓదార్పు యాత్రలు చేయవచ్చని, ప్రతిపక్ష పార్టీలు మాత్రం పాదయాత్రలు, రోడ్డు షోలు చేయకూడదనడం ఏమి న్యాయం అని ప్రశ్నించారు. భవిష్యత్తులో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చూడాలనే ఆశ ప్రజలలో బలంగా ఉందన్నారు. ఈ జీవోపై కోర్టుకు వెళతామని ఆయన తెలిపారు. సమావేశంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి టిడిపి నాయకుల పరామర్శ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

రాజమహేంద్ర వరంలో మంగళవారం నిర్వహించిన సిఎం జగన్ పర్యటనలో గాయపడి కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న వృద్ధురాలిని టిడిపి నాయకులతో కలిసి మాజీ హోంమంత్రి, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాల చినరాజప్ప పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రత పేరుతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 30 పోలీసు యాక్ట్ పెట్టి జిఓ ఇచ్చి సభలు, ర్యాలీ లపై నిషేధం విధించడం ప్రజాస్వామ్యాన్ని పాతరేయ్యడమేనని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు, వర్మ, టిడిపి నాయకుడు పెరాబత్తుల రాజశేఖర్ తదితరులున్నారు.



పరామర్శిస్తున్న టిడిపి నాయకులు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ 10వ డివిజన్ దుమ్ములపేటలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. కౌడ ఛైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, కమిషనర్ కె.రమేష్, ఇతర అధికారులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతం ప్రజలు పలు సమస్యలను వీరి దృష్టికి తీసుకురాగా సత్వరమే పరిష్కారాన్నిచ్చిందని అక్కడే ఉన్న అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మార్కెట్కమిటీ డైరెక్టర్ వాసుపల్లి కృష్ణ, మాజీ డిప్యూటీ మేయర్ పసుపులేటి ఉదయ్ కుమార్, పసుపులేటి వెంకటలక్ష్మి, స్థానిక నాయకులు మోసా పేతూరు, ఎరిపల్లి సీతారామ్, తిరిఠి జగన్నాథం, మాజీ కార్పొరేటర్లు నల్లబిల్లి సుజాత, చవ్వాకుల రాంబాబు, కర్రి శైలజ, కొప్పనాతి సత్యనారాయణ, కంపర బాబి, నగర బీసీసెల్ అధ్యక్షుడు పేర్ల రజనీకుమార్, డిఈ మాధవీ పాల్గొన్నారు. **రౌతులపూడి** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గృహాలు మంజూరు, డ్రెయినేజీ నిర్మాణ పనులు మంచినీటి కొరత వంటి పలు సమస్యలు లబ్ధిదారులు ఎంఎల్ఎ దృష్టికి తీసుకురాగా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పిటిసి గొల్లు లక్ష్మణ మూర్తి, వైసిపి మండల అధ్యక్షులు శ్రీను, డిసిసిబి డైరెక్టర్ పులి మధు వైస్ ఎంపీపీ తిరుమలరాయులు ఎంపిడిఒ ఎం.గోవిందు ఉప సర్పంచ్ వాసిరెడ్డి భాస్కర్బాబు సచివాలయ సిబ్బంది ఉన్నారు



పథకాలను వివరిస్తున్న చంద్రకళాదీప్తి. శివప్రసన్న

తదేకం ఫౌండేషన్ ట్రైసైకిల్ అందజేత

ప్రజాశక్తి - తాళ్లరేవు

తదేకం ఫౌండేషన్ సహకారంతో జనసేన పార్టీ ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ ముత్యాల శ్రీ జయలక్ష్మి ఆధ్వర్యంలో జార్జిపేట కోనేరు వద్ద వికలాంగుడు పితాని రాజేష్కు ట్రై సైకిల్ పంపిణీ చేశారు. కార్య క్రమంలో ముమ్మిడి వరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ పితాని బాల కష్ణ, అత్తిలి బాబురావు, జీ.వేమవరం సర్పంచ్ పుణ్యమంతుల సూరిబాబు, వైద్యులు ప్రసాద్, సత్య మణికంఠ, కొమ్మోజు సుబ్రహ్మణ్యం, పంపన సూరి బాబు, జార్జి పేట జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గాయపడ్డ విఆర్ఒ మృతి

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని కోలంక సచివాలయం-2 విఆర్ఒ తణుకు సాదుపల్లయ్య (48) తలకు గాయమై చికిత్స పొందుతూ మృతి చెందినట్టు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ఐదు రోజుల క్రితం బిపి అధికమై పడిపోగా తలకు గాయం కాగా కుటుంబ సభ్యులు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తలకు ఆపరేషన్ చేయగా సోమవారం అర్ధ రాత్రి మృతి చెందినట్లు వారు తెలిపారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సాదుపల్లయ్య పార్థివదేహం వద్ద చిరవూరి పార్వతి సత్యనారాయణ, సహకార సంఘ మాజీ అధ్యక్షులు కొప్పిశెట్టి స్వామినాయుడు, ఆర్ఐ వేగేశ్వరరావు, విఆంఒలు, సచివాలయ ఉద్యోగులు నివాళులు అర్పించారు.



డైనింగ్హాలును ప్రారంభించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

కెఎస్పిఎల్ సంస్థ తోడ్పాటు అభినందనీయం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ప్రజల అవసరాలకు అనుగుణంగా కేఎస్పీఎల్ సంస్థ అంది స్తోన్న సేవలు అభినందనీయమని కౌడా ఛైర్మన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి అన్నారు. రూ.40లక్షల సీఎస్ఆర్ నిధులతో కేఎస్పీఎల్ సంస్థ దుమ్ములపేట పాఠశాలలో నిర్మించిన డైనింగ్హాల్ను కౌడ ఛైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ శివప్రసన్న, కమిషనర్ కె.రమేష్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌడ ఛైర్పర్సన్ చంద్రకళాదీప్తి, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నలు మాట్లాడుతూ గతంలో కూడా కేఎస్పీఎల్ సంస్థ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని సీఎస్ఆర్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పాటునిచ్చిందన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ మాట్లాడుతూ దుమ్ములపేట స్కూల్లో ఒకేసారి 100 మంది కూర్చుని భోజనం చేసేలా సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి చొర వతో కేఎస్పీఎల్ సంస్థ ముందుకు వచ్చి నిధులు సమకూర్చిందని చెప్పారు. కార్యక్రమంలో కేఎస్పీఎల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మురళీధర్, జీఎం ఆపరేషన్స్ జాకబ్ సత్యరాజు, ఎస్ఈ సత్య కుమారి, డిఈ మాధవీ, ఏఈ నాగేశ్వరరావు, మాజీ కార్పొరేటర్లు నల్లబెల్లి సుజాత, కర్రి శైలజ, కంపర బాబి, రాగిరెడ్డి బన్ని, చిట్నీడి మూర్తి, వరిపల్లి కష్ణవేణి, వైఎస్సార్సీపీ నాయకులు సుంకర విద్యాసాగర్, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి ఇరుసుమళ్ళ విష్ణు. మాజీ డిప్యూటీ మేయర్ పసుపులేటి వెంకటలక్ష్మి, మార్కెట్కమిటీ డైరెక్టర్ వాసుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై ఎండియు ఆపరేటర్ల వినతి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండల పరిధిలో ప్రజలకు రేషన్ సరుకులు అందిస్తున్న ఎండియు ఆపరేటర్ల సమస్యలపై ఆపరేటర్లు తహశీల్దార్ ఎస్.లక్ష్మీ నరసకుమారికి వినతి పత్రాన్ని అందజేశారు. మంగళవారం సాయంత్రం పలువురు ఎండియు ఆపరేటర్లు తహశీల్దార్ను కలిసి వారి ఇబ్బందులను వివరించారు. ఈ నెల రెండో తేదీ నుంచి ఈ పాస్ యంత్రాలు పనిచేయక వేలిముద్రలు సేకరిస్తూ రేషన్ సరుకులు అందించాలని చెప్పడంతో రోజుకు కనీసం 30 కార్డులు కూడా పూర్తికాక టార్గెట్లు పూర్తి కావడం లేదన్నారు. ప్రభుత్వం అందించే హమాలీ ఖర్చులతో హెల్పర్లు రావడంలేదని, ఈ పాస్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. రెండేళ్ల క్రితం వాహనాల బీమా నిమిత్తం తమ బ్యాంకు ఖాతాల నుంచి రూ.పదివేల పైబడి బ్యాంక్ అధికా రులు సొమ్మును కట్ చేశారని, రెండేళ్లకు ఒకసారి వాహనాలకు బ్రేక్ రెన్యు వల్ చేయించాల్సి ఉండగా దాని గురించి పట్టించుకోవడం లేదన్నారు. బియ్యా నికి ఒకసారి, కందిపప్పు, పంచదారకు ఒకసారి ఒక్కో కార్డుదారుడు నుండి రెండు సార్లు వేలి ముద్రలు వేసి వాహనాలపై రేషన్ సరుకులు ఇవ్వడం కష్టతరంగా ఉందని, ఒకే వేలిముద్రతో రేషన్ సరుకులు ఇచ్చేలా చూడాలని రేషన్ పంపిణీ చేసే వాహనాల ఆపరేటర్లు పలు సమస్యలపై వినతి పత్రాన్ని తహశీల్దార్ కుమారికి అందజేశారు. తహశీల్దార్ కుమారి, ఎంఎస్ఒ రమణీలు మాట్లాడుతూ ఈ విషయాన్ని జిల్లా సప్లయిస్ అధికారి కి సమాచారం పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల ఎండీయూ ఆపరేటర్ల అధ్యక్షులు దర్శిపాటి సత్యానందం, మండల ఎండియు ఆపరేటర్లు పాల్గొన్నారు.



తహశీల్దార్ కుమారికి వినతి పత్రం ఇస్తున్న ట్రక్కు ఆపరేటర్లు



కాకినాడ 18వ డివిజన్లో ప్రజలతో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ కొండబాబు



కరపలో మాజీ ఎంఎల్ఎ అనంతలక్ష్మి, సత్తిబాబు దంపతులకు మహిళల స్వాగతం

దోచుకోవడమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వైసీపీ ప్రభుత్వంపై రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా వ్యతిరేకత రోజు రోజుకు పెరుగుతోందని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు అన్నారు. "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమానికి భాగంగా స్థానిక 18 వ డివిజన్లో పర్యటించి ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకొని జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మల్లిపూడి వీరు, డివిజన్ నాయకులు బొడ్డు శివాజీ, మామిడి శ్రీను, మల్లాడి నాగరాజు, పితాని నాగేశ్వరరావు, మల్లాడి ప్రసాద్, సంఘాని సూరిబాబు, కోనాడ సత్యనారాయణ, మల్లాడి ప్రసాద్, కాలాడి సంతోష్, బొడ్డు శివప్రసాద్, మోస తాతారావు, తాడి శ్రీను పాల్గొన్నారు. **కరప** గ్రామంలో మంగళవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, ఇంటింటికి మీ అనంతలక్ష్మి కార్యక్రమాలను 32వ రోజు నిర్వహిం చారు. రాష్ట్రం అభివృద్ధితో సమానంగా సంక్షేమ పథకాలు అందరికీ అందించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి అన్నారు. ఇంటింటికి వెళుతూ గ్రామ ప్రజల యోగ క్షేమాలతో పాటు ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో దేవు జమిందార్, కాకర్ల బుజ్జి చౌదరి, గుళ్ళిపల్లి శ్రీనివాసరావు, సింహాద్రి, కోటగిరి మహేంద్ర బాబు, మద్దూరి స్వామి పాల్గొన్నారు.

నెలాఖరుకు మహిళా మార్ట్ను ప్రారంభించాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవులో మహిళా మార్ట్ నెలాఖరులోగా ప్రారంభం కావాలని వైయస్సార్ క్రాంతి పథం ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.శ్రీ రమణి అన్నారు. తాళ్ళరేవు మండలం మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావే శంలో మహిళా మార్ట్ నిర్వహించేందుకు కమి టీలు ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య అధ్యక్షులు, ఇసి సభ్యులు, విఓఏలతో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. అందుకు కావలసిన ప్రణాళికలను ఆమె వివరిస్తూ మహిళా మార్ట్కు పెట్టుబడిగా మహిళా సంఘాల సభ్యుల నుండి సభ్యురాలకు రూ.200ల చొప్పున వాటాధనం వసూలు చేయడంలో కొంత జాప్యం ఉన్నదని, ఇంకా వసూలు కావలసిన బకాయి వాటాధనం పూర్తిస్థాయిలో ఈవారం ఆఖరికి సభ్యుల నుండి వసూలు చేయాలన్నారు.

కార్యక్రమానికి మండల సమాఖ్య అధ్యక్షురాలు ఝాన్సీ లక్ష్మి బాయి, సుమిత్ర చేయూత డిపిఎం రాయ్, ఏపిఎం సన్యాసిరావు, తాళ్లరేవు మండల కమ్యూనిటీ కోఆర్డినేటర్లు వి.కామేశ్వరరావు,పి రఘురాం, పి వెంకటేశ్వర్లు, సిహెచ్ మహాలక్ష్మి, మండల సమాఖ్య అకౌంటెంట్లు సిహెచ్ మహేష్, బీరావతి, విఓఎలు లు పాల్గొన్నారు.

సారా బట్టీపై దాడి వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని రామేశంపేటగ్రామ శివారున నాటుసారా కాస్తున్నారనే సమాచారంతో ఎస్ఐ వై.గణేష్ కుమార్ సిబ్బంది దాడి చేశారు. ఈ దాడిలో రంగంపేట మండలం సింగంపల్లి గ్రామానికి చెందిన పాలేటి నరేశ్. అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 10 లీటర్ల నాటు సారా, గ్యాస్ సిలిండర్, ఇనుప స్టౌ స్వాధీనం చేసుకున్నారు. సుమారు 100 లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేసి అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం పెద్దాపురం కోర్టుకు పంపినట్లు గండేపల్లి ఎస్ఐ వై.గణేష్ కుమార్ తెలిపారు.

ఇనుపరాడ్డుతో దాడి ఒకరికి గాయాలు

ప్రజాశక్తి -రామచంద్రపురం

కాపురంలో సాగునీటి కోసం ఘర్షణ పడగా ఒకరు ఇనుప రాడ్డుతోదాడి చేయడంతో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయని పోలీసులు తెలిపారు. వివరాలు ఇవి.. కాపవరం గ్రామానికి చెందిన ఎల్ల బోయిన నాగేంద్ర ప్రసాద్ సాగునీటి కోసం ఘర్షణ జర్గ్గా, అదే గ్రామానికి చెందిన గేశాలు వీర వెంకట సత్యనారాయణ ఇనుపరాడ్డుతో దాడి చేసి నాగేంద్ర ప్రసాద్ తలపై కొట్టాడు. ఈ దాడిలో నాగేంద్ర ప్రసాద్కు తీవ్ర గాయాలు అయ్యాయి. అతనిని రామచంద్రపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి హెడ్ కానిస్టేబుల్ జ్యోతి బాబు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని వెంకటయ్యపాలెం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. వీరిని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స పొందుతున్నట్లు ద్రాక్షరం పోలీసులు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఇవి.. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన బొలిశెట్టి దుర్గాప్రసాద్, రమేష్ లు కాకినాడ వెళ్లి వస్తుండగా గ్రామ సమీపానికి వచ్చేసరికి రోడ్డుపై ఉన్న గోతుల్లో బైక్ పల్టీ కొట్టింది. అదే సమయంలో రోడ్డు పై వేగంగా వస్తున్న వ్యాన్ రమేష్ కాళ్లపై నుండి వెళ్లిపోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించగా వీరిని మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి ఎస్ఐ పాపారావు దర్యాప్తు చేస్తున్నారు.

సిఎంకు వరికంకులు అందించిన గిరజాల

ప్రజాశక్తి-కడియం

మంగళవారం రాజమహేంద్రవరం విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్కు వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాలబాబు వరికంకులను అందించారు. ఈ సందర్భంగా రైతులకు జరుగుతున్న ప్రయోజనాన్ని ముఖ్యమంత్రికి వివరించారు. రైతులకు ప్రభుత్వం ఎంతో చేయూతనిస్తోందని దీర్ఘకాలం ప్రభుత్వ ఆశీస్సులు ఇలానే రైతులపై కొనసాగిస్తే రాష్ట్రం వ్యవసాయంలో మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.



గిరిజాల నుంచి వరికంకులు అందుకుంటున్న సిఎం




కానూరులో జరిగిన సమావేశంలో కేక్ కట్ చేస్తున్న సభ్యులు

సప్లయ్ కంపనీల సమస్యలపై చర్చ

ప్రజాశక్తి - పెరవలి

తణుకు టౌన్ రూరల్ ఏరియా షామియానా, లైటింగ్ ఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సమీక్ష సమావేశం మంగళవారం కానూరు గ్రామంలోని శ్రీనివాస సప్లయర్స్ ఆవరణ వద్ద యూనియన్ ప్రెసిడెంట్ అల్లవరపు నారాయణరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సప్లయ్ కంపెనీల యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అనంతరం నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేశారు. సమావేశానికి విచ్చేసిన సభ్యులకు శ్రీనివాస సప్లయర్స్ అధినేత సలాది చిన్మయానంద శ్రీనివాస్ ఆతిథ్యం ఇచ్చారు. కార్యక్ర మంలో సెక్రటరీ ఏసుబాబునాయుడు, ట్రెజరర్ అబ్బు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



అప్పనపల్లి బాలబాలాజీ ఆలయ ఇఒకు రిఫ్రిజిరేటర్ అందజేస్తున్న దృశ్యం

నిత్యాన్నదాన సత్రానికి రిఫ్రిజిరేటర్ బహూకరణ

ప్రజాశక్తి -మామిడికుదురు

బాల బాలాజీ నిత్యాన్నదాన సత్రం కి బ్యాంకు అఫ్ బరోడా అప్పనపల్లి బ్రాంచి పాశర్లపూడి వారు రిఫ్రిజిరేటర్ మంగళవారం బహూకరించారని ఆలయ ఇఒ ఎమ్కెటి నాగ వర ప్రసాద్ తెలిపారు. కార్యక్రమము లో ధర్మ కర్తల మండలి ఛైర్మన్ చిట్టూరి రామకష్ణ, సభ్యులు పాల్గొన్నారు.

పెరిగిన పింఛనుతో లబ్ధిదారులకు భరోసా



లబ్ధిదారులకు పింఛను అందజేస్తున్న కలెక్టర్

కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

పెరిగిన పింఛనుతో లబ్ధిదారులకు భరోసా చేకూరుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అర్హత ఉన్న వివిధ కేటగిరీల వారికి కొత్తగా 8,298 పింఛన్ల మంజూరు చేశారని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. మంగళవారం అవ్వ, తాతలకు జగనన్న ప్రభుత్వం పెంచి ఇస్తున్న వైఎస్ఆర్ పింఛను కానుకను సిఎం జగన్ రాజమహేంద్రవరం నుంచి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో అమలాపురంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తమకు పింఛను మంజూరు చేయాలని పలు ధఫాలుగా దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు. పింఛను పొందని వారు ప్రభుత్వం కల్పించిన మార్గదర్శకాలతో పింఛను పొందడం వారిలో సంతప్తి కలుగుతుందన్నారు. పెన్షన్ పొందిన వారిలో వద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, విభిన్న ప్రతిభావంతులు, డప్పు కళాకారులు, మత్స్యకారులు, కళు గీత కార్మికులు, చెప్పులు కుట్టుకునేవారు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఉన్నారన్నారు. జిల్లాలో జనవరి 2023 నుంచి కొత్తగా ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులతో కలిసి మొత్తం 9138 మందికి పెన్షన్లు మంజూరయ్యాయన్నారు. వీరికి పెన్షన్ కింద రూ.2,750 చొప్పున రూ.2 కోట్ల 55 లక్షలు విడుదల అయ్యాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,41,845 మంది వైఎస్ఆర్ పింఛను కానుక లబ్ధిదారులు ఉన్నారు. వీరి కోసం జనవరి మాసంలో రూ.65కోట్ల 51 లక్షలు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. జిల్లాలో డిసెంబర్ 2022 నాటికి రూ.2,500 గా ఉన్న పెన్షన్ పెంపు ద్వారా రూ.2,750 చొప్పున జిల్లాలో 4 కోట్ల 97 లక్షల రూపాయలు లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. జనవరి 4వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నియోజకవర్గ స్థాయిలో మండల, మున్సిపల్ కేంద్రాల్లో పెన్షన్ పెంపు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొత్తగా పెన్షన్ పొందుతున్న వివిధ కేటగిరీల లబ్ధిదారులతో కలిసి వారికి పెన్షన్ పొందే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పెంచి ఇస్తున్న పెన్షన్ కానుక సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ అధికారులతో కలిసి విడుదల చేశారు. సమావేశంలో డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ వి.శివశంకర్, అడిషనల్ డైరెక్టర్ జిలాని, అమలాపురం మున్సిపల్ కమిషనర్చ పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.



పింఛను కానుక పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

చిట్టీల మోసంపై మహిళపై కేసు

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని బ్రాహ్మణగూడెంలో చిట్టీల పేరుతో మోసం చేసిన వెంకాయమ్మపై అదే గ్రామానికి చెందిన కంకిపాటి వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ సిహెచ్వి.రమేష్ తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. తను రూ.లక్ష వరకూ చిట్టీ కట్టానని, తనలాగే చాలా మంది కట్టారని వెంకటలక్ష్మి ఫిర్యాదులో పేర్కొందని తెలిపారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టామన్నారు.

యువకుని మృతిపై కొనసాగుతున్న దర్యాప్తు

రామచంద్రపురం డిఎస్పి

ప్రజాశక్తి-మండపేట

గత ఏడాది గత డిసెంబరు 31 తేదీ రాత్రి కొణిజాల సురేష్ (26) అనుమానాస్పదంగా మతి చెందిన సంఘటన పట్టణంలో మిస్టరీగా మారింది. కేసు విచారణ సంబంధించి రెండు బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేస్తామని మంగళ వారం మండపేట పోలీస్ స్టేషన్ కు వచ్చిన రామచంద్రపురం డిఎస్పి బాలచంద్రారెడ్డి తెలిపారు.మృతుని బంధువులను, ఫొటోగ్రాఫర్లను విచారిస్తున్నామని పోస్ట్మార్టం నివేదిక రావాల్సి ఉందన్నారు.



డిఎస్పి

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - ఆలమూరు

గడప గడపకూ.. మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం పరిష్కారానికి కొత్తపేట ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. జిల్లేళ్లపేటలో గడపగడపకూ.. మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం ఆయన మండలస్థాయి అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి వీధికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో 26 కుళాయిలు ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు అందిస్తున్నామన్నారు. అలాగే గ్రామ ప్రజలకు వారి అవసరాల నిమిత్తం సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయవలసిందిగా ఆయన దృష్టికి తీసుకు వెళ్ళగా తక్షణమే స్పందించి త్వరలోనే తగిన ఏర్పాట్లు చేసి నిర్మాణ పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎన్.లావణ్య కుమార్ రాజా, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, వైసిపి గ్రామ అధ్యక్షుడు రావాడ సత్తిబాబు, వైస్ ఎంపిపి దుర్గాభవాని, ఎంపీటీసీ విజయ కుమారి, కోపనాతి శ్రీను, గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబు, వార్డ్ మెంబర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** ప్రజా సమస్యల పరిష్కరించేందుకు సిఎం జగన్ నిరంతరం కషి చేస్తున్నారని ఎమ్ఎల్సి తోట త్రిమూర్తులు అన్నారు. అంగరలో సోమవారం నిర్వహించిన 9వ రోజు గడప..గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు . గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిపి సభ్యురాలు మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, జెడ్పిటిసి సభ్యులు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు మేడిశెట్టి దుర్గారావు, అడ్డాల శ్రీనివాస్, య ర్రా వీరన్న బాబు తదితరులు ఎమ్మెల్సీ తోట వెంట పర్యటించారు. ఇంటింటా పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వంగ నల్ల శ్రీను, గంగుమళ్ళ రాంబాబు, తిరునాతి వెంకటేశ్వరరావు, కేదార్లంక గ్రామ సర్పంచ్ వీధి వెంకటరెడ్డి సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, పలు గ్రామాల ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



అంగరలో పథకాలను వివరిస్తున్న ఎమ్ఎల్సి తోట



జిల్లేళ్లపేటలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్ఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి

పిఆర్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ల డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఎపి పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ వారు రూపొందించిన నూతన సంవత్సర డైరీ ని జిల్లా పంచాయతీ రాజ్ కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇఇ చంటిబాబు మాటాడుతూ పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఇలు అన్యం రాంబాబు, రాజ్ కుమార్, వివిధ సచివాలయాలకు చెందిన ఇంజినీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



డైరీ ని ఆవిష్కరిస్తున్న పంచాయతీరాజ్ సిబ్బంది

డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - గోకవరం

మండలంలోని కొత్తపల్లిలో ది గోకవరం ఏరియా డ్రగ్ ట్రేడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ముఖ్యఅతిథులుగా బి.వెంకటరాజు, ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా వెచ్చ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శిగా కందుల సత్యనారాయణ, ట్రెజరర్గా పి.జగదీష్, సిహెచ్.రాము ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్షులు ప్రభాకర్రావు, శ్రీనివాసరావు, చలపతిరావు, బాబి తదితరులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గానికి పలువురు అభినందనలు తెలిపారు.



కార్యవర్గాన్ని అభినందిస్తున్న దృశ్యం